ఎస్సారెస్పీ కాల్వకు షట్టర్ లేక

నీట మునుగుతున్న పొలాలు

నీటమునిగిన పొలాలు

పొలాల పైనుంచి పారుతున్న కాల్వ నీరు

ఓదెల, జనవరి 12: ఎస్సారెస్పీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతుల పొలాలు నీటి మునుగుతూ నష్టపోవాల్సి వస్తున్నది. ఎస్సారెస్పీ డీ-86 నుంచి వెళ్లే 42ఆర్ ఉప కాల్వకు షట్టర్ లేకపోవడంతో కాల్వ ఉబికి కాల్వ పైనుంచి పొలాల మీదుగా నీరంతా వృథాగా పోతూ పంట నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప కాల్వకు షట్టర్ లేకపోవడం, నీరు కాల్వ సామర్థ్యానికి మించి రావడంతో వరి నారు కొట్టుకుపోవడంతో పాటు గెట్లకు గండ్లు పడుతున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎస్సారెస్పీ అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఎవరు పట్టించోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

యువశక్తి యూత్ క్లబ్ ప్రారంభం

ధర్మారం,జనవరి12: పత్తిపాకలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారం ఏర్పాటైంది. ఈ క్లబ్‌ను జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి వెంకట్ రాంబాబు, జిల్లా కో ఆర్డినేటర్ రవీందర్ ప్రారంభించారు. ధర్మారానికి చెందిన దాగేటి ప్రవీణ్ ఫౌండేషన్ ఫౌండర్ దాగేటి ఉదయ్ అసోసియేషన్ కార్యాలయం, లైబ్రరీ కి కావలసిన పోటీ పరీక్షల పుస్తకాల కోసం రూ.10 వేలు అందజేశారు. వివేకానంద స్వామి 162 జయంతి ఉత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మారం ఎస్ఐ శీలం లక్ష్మణ్,పత్తిపాక ప్యాక్స్ చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం సుజాత రవీందర్ రెడ్డి,జీపీ కార్యదర్శి కిరణ్ .యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు రేషవేణి మహేష్ ,స్తానిక యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సోను, ఉపాధ్యక్షుడు ధీరజ్ రిషి ,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,యువకులు త్రినేష్, ఆదర్శ్,రాకేశ్,ఇర్ఫాన్, చిరు, నితిన్, సిద్దు, వినీత్, మహేశ్, అక్షయ్ కుమార్, శ్రీను, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు, ప్రముఖులు

'ధరణి' పుస్తకావిష్కరణ

ఓదెల, జనవరి 12: కనగర్తి గ్రామానికి చెందిన కోరుట్ల తహసీల్దార్ ఇట్యాల వెంకట కిషన్ రాసిన 'ధరణి' పుస్తకాన్ని కవులు, ప్రముఖులు ఆదివారం ఆవిష్కరించారు. వెంకట కిషన్ తండ్రి ఇటీవల మృతి చెందగా, తన తండ్రి వెంకటయ్య సంస్మరణ సభ కార్యక్రమంలో తహసీల్దార్ రచించిన 'ధరణి', బాపు నీ జీవన కొనసాగింపు నేను అనే రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవి, రచయిత అల్లం రాజయ్య, సినీ నటుడు రాదండి సదయ్య, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, కవులు నాగభూషణం, అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, దేవేందర్, ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ధర్మారం,జనవరి12: మండలంలోని రచ్చపల్లి గ్రామానికి చెందిన కొండగట్టు ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ సౌత్ జోన్ సేస్టోబాల్ చైర్మన్ జక్కుల దామోదర్ రావు చింతలపల్లిలోని ఎస్సీ కాలనీలో ఆదివారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలం దృష్ట్యా నిరుపేదలను గుర్తించి వాటిని వారికి అందజేశారు.ఈ సందర్భంగా దామోదర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నార మహేందర్, బుర్ర తిరుపతి, తమ్మనివేణి మల్లేష్, కొమ్మ మల్లేష్, ఒల్లాల సతీష్, కొమ్మ అజయ్, సందనవేణి తిరుపతి, కత్తె రసాల రాజన్న, పెర్క లచ్చయ్య,కాంపెల్లి రాజేశం, చొప్పదండి సతీశ్, పెర్క మహేశ్ పాల్గొన్నారు.

మంథని : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి : నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్ : నివాళులర్పిస్తున్న నాయకులు

వివేకానందుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి

విద్యార్థులతో జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఏ సురేశ్

సుల్తానాబాద్ రూరల్ : నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లి, జనవరి12: యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని దేశ సంస్కృతీసంప్రదాయాలు, జాతి ఔన్నత్యం కోసం పాటుపడాలని డీవైఎస్‌వో ఏ సురేశ్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి యూత్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డీ శంకర్ అంజి, వీ సురేందర్, డీ రమేశ్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్,జనవరి 12: రేగడిమద్దికుంటలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. నోముల రాజిరెడ్డి, న్యాయవాది కిషన్, యూత్ సభ్యులు ఉన్నారు..

జూలపల్లి, జనవరి 12 : జూలపల్లిలోని మందోట ప్రాంతంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘు వీర్‌సింగ్ స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓదెల, జనవరి 12: ఓదెలలలో హిందూ వాహిని ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి, సారంగం, క్యాతం మల్లేశం, సిద్దార్థ, విష్ణు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జనవరి 12: కాల్వశ్రీరాంపూర్, మంగపేటలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. కార్యక్రమాల్లో వివేకానంద యూత్ సభ్యుడు చిలువేరు సంపత్, నాయకులు రమేశ్, పూరెళ్ల దిలీప్, సిరిపురం రమేశ్, తాటికొండ శ్రావణ్, క్రాంతికుమార్ ఉన్నారు.

ధర్మారం,జనవరి12: ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో ధర్మారంలో స్వామి వివేకనంద జయంతి నిర్వహించారు. జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి ఆకుల వంశీ, నాయకులు జశ్వంత్, మనోజ్, సంతోష్, అవినాష్ ,అరవింద్, యశ్వంత్ పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, జనవరి 12: బీసీ సంఘం జాతీయ నాయకుడు కొమటిపల్లి రాజేందర్ కూనారం రోడ్‌లో స్వామి వివేకానందుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జెండా చౌరస్తాలోని స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాల వేసి నివాళుర్పించారు.

రామగిరి, జనవరి 12: సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా 80 మంది పాల్గొన్నారు. వివిధ కేటగిరిలో 15 మందిని ఎంపిక చేశారు. విజేతలకు త్వరలో బహుమతులు అందజేయనున్నట్లు అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య, తిరుపతి, శ్రీపాదరావు, సురేశ్, సదానందం తదితరులున్నారు.

మంథని, జనవరి 12: స్వామి వివేకానందుడి జయంతి వేడుకలను మంథనిలో రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. బస్టాండ్ ఏరియాలోని స్వామి వివేకానందుడి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ, ఏబీవీపీ నాయకులు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో నాయకులు తగరం శంకర్‌లాల్, మాచీడి రాజుగౌడ్, పెడగ శ్రీనివాస్, ఇర్ఫాన్, రాజబాబు, అజయ్, సంతోష్, శ్రీనివాస్, చిలువేరి సతీష్, నారమల్ల కృష్ణ, జంగపల్లి అరవింద్, సంతోష్, డిగంబర్, సాయినిలక్షిత్, విశాల్, పెండ్యాల లిఖిత్, విష్ణు, సూర్య, మణిచరణ్ పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే పోటీలు

భోగి మంటలు వేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి కమాన్, జనవరి 12 : మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకే ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యభవన్‌లో ఆదివారం భోగి వేడుకలు, ముగ్గుల పోటీ నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై భోగి మంటలు వేసి, పూజలు చేశారు. మహిళలు, యువతులు వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలతో కలిసి పరిశీలించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాశ్‌రావు, మహిళలు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డు కుటుంబానికి సాయం

రామగిరి, జనవరి 12: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు ఆకుల శ్రావణ్‌కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు ఎస్ అండ్ పీసీ సెక్యూరిటీ గార్డులు, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది. ఆర్జీ-3 ఎస్ఓ షబ్బీరుద్దీన్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ పోగుల స్వామి ద్వారా రూ.96వేలు సాయం అందించారు. కార్యక్రమంలో యాక్టింగ్ జమేదార్ ఓదన్న, బొచ్చు శంకర్, కాంట్రాక్టర్ సతీశ్, కుమారస్వామి, మేడ రమేశ్, నాగరాజు, సూపర్‌వైజర్లు తూముల రాజేశం, కలవేన సదానందం, మహేందర్ పాల్గొన్నారు.

సింగరేణి స్థలంలోని ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి

గోదావరిఖని, జనవరి 12: రామగుండం మండలంలో సింగరేణి స్థలంలో ఇండ్లు కట్టుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. ఆదివారం ఉమ్మడి కరీంనగర్‌లో జరిగిన జిల్లాస్థాయి కార్యాచరణ, ప్రణాళిక సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు జిల్లాలోని అర్హులందరూ పొందేలా మంత్రి శ్రీధర్‌బాబు సూచనలతో అమలు చేయను న్నట్లు తెలిపారు.

లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్

పెద్దపల్లి రూరల్, జనవరి 12: రంగాపూర్‌లోని రాధాకృష్ణ గార్డెన్స్‌లో ఆదివారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్‌మీట్ కాఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లయన్స్‌క్లబ్ బాధ్యులు డాక్టర్ టీ వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ విజయ, డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ శరణ్య యాదవ్, మేకల మారుతి యాదవ్, గంట వెంకట రమణారెడ్డి, జజ్బార్‌ఖాన్ పలువురు లయన్స్‌క్లబ్ సభ్యులు హాజరయ్యారు.రాఘవాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ డ్రోన్ షాప్‌ను ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆడెపు వెంకటేశం, చుంచు సదయ్య, గంట రమేశ్ పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావద్దు

కమాన్‌పూర్, జనవరి 12ః జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని విశ్వ విజ్ఞాన్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ కంట్రీ ప్రాజెక్టులో భాగంగా మత్తుకు బానిస కావద్దని కరపత్రాలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, మచ్చగిరి రాములతో కలిసి ఆవిష్కరించారు. నేటి సమాజంలో యువత పెడదోవ పడుతూ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని సొసైటీ అధ్యక్షుడు మల్లారపు అరుణ్‌కుమార్ తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నల్లవెల్లి శంకర్, మట్ట శంకర్, రంగు సత్యనారాయణ, జంగపల్లి అజయ్, పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, కొయ్యడ సతీష్, జంగపల్లి రాజేష్, చిప్పకుర్తి సత్యనారాయణ, మొండయ్య, సదానందం, లక్ష్మినారాయణ, తిరుపతి, సారయ్య, సతీశ్, శ్రీనివాస్, సుధాకర్, చంద్రమౌళి, ఇక్బాల్, ఇంతియాజ్, మనోహర్, స్వరాజ్ ఉన్నారు.

మహిళ లకు ముగ్గుల పోటీలు

జూలపల్లి : బహుమతులు అందజేస్తున్న బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 12: విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి దుర్గా వాహిని మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నారాయణ పాఠశాల, మార్కండేయకాలనీ శివాలయం ప్రాంగణంలో ముగ్గుల పోటీలు జరిగాయి. రమాదేవి, స్వర్ణలత, ఎర్ర పద్మ, శ్రావ్య విజేతలుగా నిలిచారు. వీరికి ఇరిగేషన్ డిపార్టుమెంట్ ఇంజినీర్ అర్చన సంతోష్ రావు, వీహెచ్‌పీ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్ బహుమతులను అందజేశారు.

వోపో ఆధ్వర్యంలో..

రామగుండం నియోజకవర్గ విశ్వ బ్రహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక్కడ రామగుండం వోపో అధ్యక్షుడు నాగమల్యాల రాజమౌళిచార్యులు, ప్రధానకార్యదర్శి పానుగంటి స్వామి, ఆలయ చైర్మన్ మామిడిపల్లి భాస్కర్, కజాంపురం ప్రభాకర్ చారి, ఉపేందర్, పానుగంటి మారుతి, కత్రోజ్ మోహన్, రామయ్య, రాజయ్య ఉన్నారు.

పెద్దాపూర్‌లో..

జూలపల్లి, జనవరి 12 : పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. బొజ్జ లాస్య, గడ్డమీద భాగ్య, మల్కాపురం శిరీష తొలి మూడు స్థానాల్లో నిలవగా బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో నాయకులు తొగరు శ్రీనివాస్, తీగల అశోక్‌గౌడ్, ఉయ్యాల శ్రీని వాస్, దాడి రవీందర్, గడ్డమీద, నరేశ్, దాడి గణేశ్, చామనపెల్లి శంకర్, బొడ్ల వెంకటేశ్, దాడి రాజయ్య, ఆశాడపు సంపత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతకు సన్మానం

జ్యోతినగర్, జనవరి 12: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య శ్రీరాముని మందిరానికి హైదరాబాద్ నుంచి దీక్షాపరుల పాదయాత్ర పర్యటనను విజయవంతంగా ముగించుకొని వచ్చిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఓల్లాల మల్లేశంను ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సన్మానించారు. ఈ మేరకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో మల్లేశంను సత్కరించారు. ఇక్కడ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, నాయకులు ఈదునూరి పర్వతాలు, ఈదునూరి శంకర్, వీరా లాల్, ఓల్లాల కమలాకర్, ఆనంద్, తిరుపతి, కిషోర్, రాము, వేణు, మారుతి, చిలకలపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

కమాన్‌పూర్ లయన్స్ క్లబ్‌కు పురస్కారాలు

కమాన్‌పూర్,జ నవరి 12: పెద్దపల్లిలో జరిగిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్‌లో కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ 8 అత్యున్నత పురస్కారాలు పొందింది. క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న సేవలకు పురస్కారాలు దక్కాయి. ఎమ్మెల్యే విజయ రమణారావు క్లబ్ సేవలను కొనియాడారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు ఇనగంటి భాస్కరరావు, లగిశెట్టి చంద్రమౌళి, చొప్పరి సంతోష్, జబ్బర్ ఖాన్, లింగమూర్తి పాల్గొన్నారు.

కూనారంలో పేకాట స్థావరంపై దాడి

కాల్వశ్రీరాంపూర్, జనవరి12: కూనారంలో పేకాట శిబిరంపై శనివారం రాత్రి పోలీసులు దాడి చేశారు. పేకాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. వారి నుంచి రూ.41760, ఏడు మొబైల్ ఫోన్లు, మూడు మోటర్ బైక్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ముందస్తు సంక్రాంతి సంబురాలు

చిన్నారులకు భోగి పండ్లు వేస్తున్న ప్రిన్సిపాల్ వాణి

పెద్దపల్లి కమాన్, జనవరి12: పల్లవి మోడల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు హరిదాసు, సంప్రదాయ దుస్తులతో వివిధ వేషధారణతో అలరించారు. ముగ్గులు, పతంగుల పోటీలు ఏర్పాటు చేశారు. బొమ్మల కొలువు నిర్వహించారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. భోగి మంటలు వేశారు. ఆయా పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కర్పస్పాండెంట్ శోభారాణి, ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాజ హితులను ఎప్పటికీ మర్చిపోరు

జూలపల్లి, జనవరి 12 : సమాజ హితం కోసం పాటుపడే వ్యక్తులను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పేర్కొన్నారు. జూలపల్లికి చెందిన మారం తిరుపతి యాదవ్, పెద్దపల్లికి చెందిన మ్యాకల మల్లేశంకు అమెరికాలోని ప్రఖ్యాత 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' సంస్థ ఇటీవల డాక్టరేట్ ప్రధానం చేసి గౌరవించింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో యాదవ సంఘం ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టాల మల్లేశం, సంఘం అధ్యక్షుడు కొమ్మ ఐలయ్య, ఉపాధ్యక్షులు మెండె రాజయ్య, మల్లెత్తుల కన్కయ్య, కోశాధికారి మారం వెంకటరమణ, నాయకులు మల్లెత్తుల నర్సయ్య, మెండె మల్లేశం, దారవేని పోశాలు, పొలవేని సతీశ్, బొప్పెనపెల్లి చంద్రయ్య పాల్గొన్నారు.



జూలపల్లిలో సన్మానిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్

దివ్యాంగుల సంఘం కార్యవర్గం

ధర్మారం,జనవరి12: ధర్మారం ఏఎంసీలో దివ్యాంగుల సంఘం మండల కమిటీని జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నులిగొండ భాస్కర్, తాండ్ర రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా గుమ్మడి రమేశ్, మండల గౌరవాధ్యక్షులుగా ఎనగంటి గంగయ్య, రాచమల్ల సత్యం, ఉపాధ్యక్షుడిగా దారవేణి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా చేపూరి శేఖర్, ప్రచార కార్యదర్శిగా జక్కుల సంతోష్ ,కోశాధికారిగా చెనెల్లి రాజేశం, సభ్యులను ఎన్నుకున్నారు.

గురుకులం ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 12: రామగుండం మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ గుల్బం శ్రీధర్‌కు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ(ఆమెరికా) డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ నెల 10న చెన్నైలో జరిగిన డాక్టరేట్ ప్రధానోత్సవంలో గత 25ఎళ్లుగా ఉపాధ్యాయుడిగా, ప్రిన్సిపాల్‌గా విద్యాలో విద్యార్థులకు అందిస్తున్న సేవలకు డాక్టరేట్ లభించడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

విలీన సభను జయప్రదం చేయండి

గోదావరిఖని, జనవరి 12: ఈ నెల 18న కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించే ఐఎఫ్‌టీయూ విలీన సభను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, నాయకుడు ఈదునూరి రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక పైలాన్ చౌరస్తాలో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో విలీన సభ వాల్‌పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. నాయకులు ఈ నరేశ్, ఎం దుర్గ య్య, ఈ రాజేందర్, గుండేటి మల్లేశం, కొండ్ర మొగిళి, సిహెచ్ శేఖర్, మొండయ్య, ప్రసాద్, సాంబయ్య, అన్వేశ్, రాజన్న ఉన్నారు.

సామాజిక విధ్వంసం బంద్ చేయండి

గోదావరిఖని, జనవరి 12: పట్టణంలో ఎలాంటి చట్టబద్ధత, ప్రణాళిక లేకుండా స్థానిక ఎమ్మెల్యే, సింగరేణి యాజమాన్యం చెపడుతున్న సామాజిక విధ్వంసాన్ని బంద్ చేయాలని హెచ్ఎంఎస్ నాయకుడు తోట వేణు డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి క్వార్టర్లలో నివాసం ఉంటున్న కార్మికులను సంప్రదించకుండా విధ్వంసం ఏమిటని ప్రశ్నించారు. బడ్జెట్ అనుమతి లేకుండనే ఎమ్మెల్యే షాపింగ్ కాంప్లెక్స్‌కు సింగరేణి రూ. 20కోట్లు ఇచ్చిందని ప్రచారం చేయడం సహించరానిదన్నారు. సామాజిక అభివృద్ధి పేరిట విధ్వసానికి దూకుడు తగదన్నారు. ఇక్కడ క్వార్టన్ నిర్వాసితులు ఉన్నారు.

గోదారంగనాథస్వామి కల్యాణం

జూలపల్లి, జనవరి 12 : కుమ్మరికుంటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ గోదారంగనాథస్వామి తిరుకల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు వేదపండితులు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేనినేని సంతోష్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కామ రాజు, ఆవుల గోపాల్, తమ్మడవేని మధుకర్ పాల్గొన్నారు.